
ప్రజాదీవెన సభలో పాల్గొన్న కొలన్ హన్మంతరెడ్డి, కేఎం ప్రతాప్ తదితరులు


కొలన్ హన్మంతరెడ్డికి మద్దతు తెలుపుతున్న వైఎస్సార్‌టీపీ నాయకుడు సాతాల గోపాల్ తదితరులు


హన్మంతరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన చంద్రానగర్ వాసులు


ప్రగతినగర్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో సమావేశమైన కొలన్ శ్రీనివాస్‌రెడ్డి

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను గెలిపించాలి

కుత్బుల్లాపూర్ అభ్యర్థి కొలన్ హన్మంతరెడ్డి

నిజాంపేట్: కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు ప్రతిపక్షాల వెన్నులో వణుకు పుట్టిస్తున్నాయని... తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్‌ను వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని కుత్బుల్లాపూర్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంతరెడ్డి అన్నారు. జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ వేణుగోపాలస్వామి ఆలయ మైదానంలో మంగళవారం ప్రజాదీవెన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా హన్మంతరెడ్డి మాట్లాడుతూ... తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేవలం గులాబీ నాయకులే లబ్ధి పొందారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.500లకే గ్యాస్ సిలిండర్, 2 లక్షల ఉద్యోగాలు, నిరుపేదలకు ఇళ్ల స్థలాలతో పాటు ఇళ్లను కట్టించి ఇస్తామన్నారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ మాజీ అధ్యక్షుడు కె.ఎం.ప్రతాప్, ఏఐసీసీ మహిళా కాంగ్రెస్ సభ్యురాలు దీపారాజ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి, కాంగ్రెస్ నాయకుడు కేపీ విశాల్‌గౌడ్, మేడ్చల్ మల్కాజ్ గిరి కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఆర్.లక్ష్మీ, మల్లారెడ్డి, జహంగీర్, తానం శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


జగద్గిరిగుట్టలో జరిగిన ప్రచార సభలో సీపీఐ రాష్ట్ర నాయకుడు నారాయణ, కొలన్ హన్మంతరెడ్డి

వైఎస్సార్‌టీపీ నేతల మద్దతు..

వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి షర్మిలమ్మ ఆదేశాలతో కుత్బుల్లాపూర్ కో.ఆర్డినేటర్ సాతాల గోపాల్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించారు. ఈ మేరకు కాంగ్రెస్ అభ్యర్థి కొలన్ హన్మంతరెడ్డిని కలిసి వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి పని చేస్తామని పేర్కొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన చంద్రానగర్ యువకుల

చింతల్ డివిజన్ చంద్రానగర్‌కు చెందిన బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ బాలిరెడ్డి ఆధ్వర్యంలో పూర్ణ చందర్ రావు, పూర్ణ చందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సత్య రెడ్డి, సాయికిరణ్ రెడ్డి, చందు, చంద్రా రెడ్డి, సూర్యచంద్రా రెడ్డి, భావానీ, లక్ష్మీ, రవళి తదితరులు కాంగ్రెస్‌లో చేరారు. వారికి కొలన్ హన్మంతరెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

సీపీఐ నేత నారాయణతో కలిసి ప్రచారం

జగద్గిరిగుట్ట డివిజన్ శ్రీనివాస్‌నగర్ బస్టాండ్‌లోని అంబేడ్కర్ వద్ద సీపీఐ రాష్ట్ర నాయకుడు నారాయణతో కలిసి కొలన్ హన్మంతరెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. భగతసింగ్‌నగర్ మీదుగా మక్దూమ్‌నగర్ నుంచి జగద్గిరిగుట్ట లాస్ట్ బస్టాప్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం జరిగిన సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. జగద్గిరిగుట్ట మోచ సంఘం అధ్యక్షుడు లక్ష్మణ్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.


కుత్బుల్లాపూర్ వేణుగోపాలస్వామి ఆలయ మైదానంలో జరిగిన కాంగ్రెస్ ప్రజా దీవెన సభకు హాజరైన జనం

సంక్షేమ సంఘం సభ్యులతో సమావేశం

కొలన్ హన్మంతరెడ్డికి మద్దతుగా సీనియర్ నాయకుడు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి పంచవటి అపార్ట్‌మెంట్‌లో సంక్షేమ సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హన్మంతరెడ్డి సోదరుని కుమార్తె మేఘనారెడ్డి పాల్గొని హస్తం గుర్తుపై ఓటేయాలని కోరారు. కొలన్ హన్మంత్‌రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రతిరోజు పాదయాత్ర చేస్తున్నారు. వారు పార్టీ కార్యాలయాలను ప్రారంభిస్తూ కార్యకర్తల్లో చైతన్యం నింపుతున్నారు. అదే విధంగా ప్రగతినగర్‌లోని సీనియర్ సిటీజెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో సమావేశమై హన్మంత్‌రెడ్డికి గెలిపించాలని కోరారు.

ప్రజల ప్రాణాలతో చెలగాటం

పట్టించుకోని పీసీబీ అధికారులు

జీడిమెట్ల: ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ నడుస్తున్న రసాయన పరిశ్రమపై అధికారులు చర్యలు తీసుకోవాలని సుదర్శన్ నగర్ పారిశ్రామికవేత్తలు కోరుతున్నారు. జీడిమెట్ల ఫేజ్-1లోని సుదర్శన్‌నగర్‌లో శ్రీశ్రీ కెమికల్స్ పరిశ్రమ ఉంది. సదరు పరిశ్రమలో ఈనెల 12వ తేదీన అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. రసాయన డ్రమ్ములకు మంటలు అంటుకోవడంతో భారీ ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. సమాచారం తెలుసుకున్న జీడిమెట్ల ఫైర్ స్టేషన్ సిబ్బంది మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తుండగానే ఘాటైన రసాయన వాసనలకు ముగ్గురు ఫైర్ సిబ్బంది అస్వస్థతకు గురయ్యారు. వారిని వెంటనే ఆస్పత్రికి తరలించారు.

అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చేరిన మరో ఐదుగురు..

12వ తేదీన దీపావళి కావడంతో సమీప పరిశ్రమల వారు పూజలు నిర్వహిస్తున్నారు. అదే సమయంలో మంటలు చెలరేగి పొగలు రావడంతో అక్కడే ఉన్న పక్క పరిశ్రమల వారు రసాయనాల పొగల వాసనకు ఐదుగురు వ్యక్తులు అస్వస్థతకు గురయ్యారు. వెంటనే పక్క పరిశ్రమల వారు బాధితులను ఆస్పత్రికి తరలించారు.

పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి..

సదరు శ్రీశ్రీ కెమికల్స్ పరిశ్రమ నుంచి ప్రతినిత్యం ఘాటైన రసాయనాల వాసనలు వస్తున్నాయని చుట్టు పక్కల వారు అంటున్నారు. సదరు పరిశ్రమ ట్రేడింగ్ పేరిట అనుమతులు పొంది ఇక్కడే పరిశ్రమలో రసాయనాలు, సాల్వెంట్స్ మిక్సింగ్ పనులు నిర్వహిస్తున్నారని వారు తెలిపారు. అగ్నిప్రమాదం సైతం సాల్వెంట్స్ మిక్సింగ్ చేసే క్రమంలో జరిగి ఉండవచ్చని వారు అంటున్నారు. ఏది ఏమైనప్పటికి పీసీబీ, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, ఐలా, అధికారులు సదరు పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


బోర్డు లేకుండా ఉన్న శ్రీశ్రీ కెమికల్స్ పరిశ్రమ

పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్

సాక్షి, మేడ్చల్ జిల్లా: శాసనసభ ఎన్నికలకు సంబంధించి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఎన్నికల కమిషన్ సూచనలు తప్పకుండా పాటిస్తున్నామని, 30 జరిగే పోలింగ్ నిర్వహణకు కూడా అవసరమైన కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్, జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, ఉన్నత స్థాయి అధికారులతో ఆయన మాట్లాడారు. ఎన్నికల ఏర్పాట్లపై నియోజకవర్గాల వారిగా రిటర్నింగ్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్‌కు సంబంధించి ముందస్తుగానే ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లాలో నూతన ఓటర్లకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయడంతో పాటు ప్రతి ఓటరుకు సమాచార స్లిప్పులు పంపిణీ చేస్తున్నామని, అందుకు సంబంధించి ప్రతిరోజూ నివేదిక కోరుతున్నట్లు పేర్కొన్నారు. పోలింగ్ రోజు విధులు నిర్వహించే ఉద్యోగులు, సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తయిందన్నారు.

పూర్తయిన ర్యాండమైజేషన్ ప్రక్రియ

సాక్షి, మేడ్చల్ జిల్లా: శాసనసభ ఎన్నికలకు సంబంధించి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో మొదటి విడత ర్యాండమైజేష్ ప్రక్రియను వివిధ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. అలాగే,జిల్లాకు కేటాయించిన అదనపు బ్యాలెట్ యూనిట్ల పరిశీలన కూడా పూర్తయ్యిందన్నారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ,రాజకీయ పార్టీల నాయకులతో కలిసి ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ పూర్తి చేశారు. మల్కాజిగిరి, ఉప్పల్ శాసనసభ నియోజకవర్గాలకు అదనపుంగా బ్యాలెట్,కంట్రోల్ యూనిట్లు అవసరం కాగా, మల్కాజిగిరి నియోజకవర్గానికి 1,096 బ్యాలెట్ యూనిట్లు, 23 కంట్రోల్ యూనిట్లు, ఉప్పల్ నియోజకవర్గానికి 1,060 బ్యాలెట్ యూనిట్లు, 15 కంట్రోల్ యూనిట్లు కేటాయించి ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

ఎన్నికలకు పూర్తి ఏర్పాట్లు చేయండి

శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఐదు నియోజకవర్గాల్లో పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేసేలా అవసరమైన చర్యలను ముందస్తుగా చేపడుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఈ విషయంలో అధికారులకు అవసరమైన సూచనలు జారీ చేశామన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా ఎన్నికల పరిశీలకులు పూర్వాగార్గ్, అమన్మిట్టల్‌తో కలెక్టర్ గౌతమ్ ఎన్నికల ఏర్పాట్లపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ప్రతి నియోజకవర్గంలో ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేలా అవసరమైన చర్యలు చేపట్టామన్నారు. ఎన్నికల పరిశీలకులు పూర్వాగార్గ్, అమన్ మిట్టల్ కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) కేంద్రాన్ని ఈ సందర్భంగా పరిశీలించారు.


ఇందిరమ్మ కాలనీలో ప్రచార సభలో మాట్లాడుతున్న వివేకానంద్


వెంకటాద్రినగర్‌లో ఎమ్మెల్యే వివేకానంద్‌కు హారతులు పడుతున్న మహిళలు


రామ్‌రెడ్డినగరలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్‌కే ఓటేయాలి

కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి కేపీ వివేకానంద్




శ్రీనివాస్‌నగర్‌లో ఎన్నికల ర్యాలీ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద్,పార్టీలో చేరిన పలువురు

కుత్బుల్లాపూర్: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలోని బీఆర్ఎస్ తొమ్మిదేళ్ల పాలనలో నగర శివారు ప్రాంతాల్లో సైతం అభివృద్ధిలో దూసుకువెళ్తున్నాయని... అభివృద్ధి ముందుకు సాగాలంటే మరోసారి కారు గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. మంగళవారం దుండిగల్ మున్సిపల్ బహదూర్‌పల్లి, ఇందిరమ్మకాలనీ, వినాయకనగర్, ఉదయగిరికాలనీ, అయోధ్య విల్లాస్ తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే వివేకానంద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

◆ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ప్రతిపక్షాలలక్ష మాయమాటల్లో పడి మోసపోవద్దన్నారు. సీఎం కేసీఆర్‌తోనే బంగారు తెలంగాణ సాధ్యమన్నారు. మూడోసారి తనను గెలిపించి ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పద్మారావు, కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, సుజాత, నవనీత, సత్యనారాయణ, భరత్, నాయకులు కొమురయ్యయాదవ్, శ్రీకాంత్, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

◆ సుభాష్ నగర్ డివిజన్ పరిధి భాగ్యలక్ష్మి కాలనీ వాసులు, వెంకటాద్రి కాలనీల్లో ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే వివేకానంద్‌ను ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఆయనకు మద్దతుగా పలువురు బీఆర్ఎస్‌లో చేరగా పలు సంఘాల నాయకులు ఏకగ్రీవ తీర్మాన పత్రాలు అందజేశారు. అదే విధంగా గంపల బస్తి, రామ్‌రెడ్డినగర్ లలో పార్టీ కార్యాలయాలను ప్రారంభించారు.

◆ ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పోలె శ్రీకాంత్, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, సీనియర్ నాయకులు రంగారావు, ఎమ్మెస్ వాసు, గుబ్బల లక్ష్మీనారాయణ, బలరామ్‌రెడ్డి, బిజిలి సాంబయ్య, అడప శేషు తదితరులు పాల్గొన్నారు.

◆ సుభాష్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బలరామ్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రీసాయి భవాని నాయీ బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు ఎమ్మెల్యేను కలిసి మద్దతు ప్రకటించారు. సంఘం అధ్యక్షుడు రమేష్ నాయీ, ఉపాధ్యక్షుడు శంకరయ్య నాయీ, ప్రధాన కార్యదర్శి శివకుమార్ నాయీ తదితరులు ఉన్నారు.

◆ జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి మగ్దుంనగర్, శ్రీనివాస్‌నగర్, రింగ్‌బస్తీలలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఎన్నికల ప్రచారం నిర్వహించగా ప్రజలు తండోప తండాలుగా తరలివచ్చి నీరాజనాలు పలికారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షుడు రుద్రా అశోక్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ వేణుయాదవ్, సీనియర్ నాయకులు కృష్ణ గౌడ్, పాపులు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యేకు తీర్మాన పత్రం అందజేస్తున్న శ్రీసాయి భవాని నాయీ బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు


సుభాష్‌నగర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్


బహదూర్‌పల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

గెలిపిస్తే సమస్యలన్నీ పరిష్కరిస్తా

కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్


ప్రజలకు అభివాదం తెలుపుతున్న కూన శ్రీశైలంగౌడ్


వెంటాద్రినగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ శ్రేణులు


కళావతినగర్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్న కూన శ్రీశైలంగౌడ్


లక్ష్మినగర్‌లో మహిళలను పలకరించి వారి సమస్యలు తెలుసుకుంటున్న కూన శ్రీశైలంగౌడ్

కుత్బుల్లాపూర్: అవినీతిమయ బీఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని.. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కమలం గుర్తుపై ఓటేయాలని బీజేపీ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. మంగళవారం సుభాష్‌నగర్ డివిజన్ వెంకటాద్రినగర్, సుభాష్‌నగర్ మార్కెట్ లాస్ట్‌బస్టాప్ ప్రాంతాల్లో శ్రీశైలంగౌడ్ ఎన్నికల ప్రచార సభ నిర్వహించారు.

◆ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తొమ్మిదేళ్లుగా సుభాష్‌నగర్ డివిజన్ అభివృద్ధికి దూరంగా ఉందన్నారు. తనను గెలిపిస్తే ప్రజల సమస్యలను పరిష్కరించడంతో పాటు మౌలిక వసతులను మెరుగు పరుస్తామన్నారు.

◆ బీజేపీ అధికారంలోకి వస్తే యువతకు ఉద్యోగాలు, పేదలకు ఇండ్లు, రేషన్ కార్డులు, ఇళ్ల పట్టాలు, 10 లక్షల ఆరోగ్య బీమా కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్.మల్లారెడ్డి, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


సుభాష్‌నగర్ లాస్ట్‌బస్టాప్‌లో ఎన్నికల ర్యాలీలో ప్రసంగిస్తున్న బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్

◆ కూన శ్రీశైలంగౌడ్‌కు మద్దతుగా జనసేన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ నందగిరి సతీష్ ఆధ్వర్యంలో షాపూర్ నగర్‌లోని ఎంజెఎస్ గార్డెన్‌లో 'జనసేన జంగ్ సైరన్'సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్ హాజరై, జనసైనికులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనసేన మద్దతుతో కుత్బుల్లాపూర్‌లో బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయమని పేర్కొన్నారు.

◆ సూరారం డివిజన్ పరిధి కళావతి నగర్, ఏపీ ఏసీ కాలనీ, రాజీవ్ గాంధీ నగర్, శివాలయ నగర్, మస్తాన్ బిల్డర్స్, లక్ష్మీ నగర్, సూరారం విలేజ్, విశ్వకర్మ కాలనీల్లో బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించగా మహిళలు హారతులు పట్టారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న సమస్యలను తెలుసుకున్న శ్రీశైలంగౌడ్ వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.


షాపూర్‌నగర్ ఎంజెఎస్ ఫంక్షన్‌హాల్‌లో జనసేన జంగ్ సైరన్‌కు హాజరైన కార్యకర్తలు


జనసేన జంగ్ సైరన్‌లో మాట్లాడుతున్న కూన